ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం బుధవారం 22-5-2024 సంపుటి :1 సంచిక :262 పేజీలు : 4 వెల : 5-00



## ఆప్ నేతలతో తన కుటుంబానికి ముప్పు

- సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారంతో దుష్ప్రచారం
-ఆప్ ఎంపీ స్వాతి మాలీవాల్ ఆరోపణ

2లో

## ఏపీ ఎన్నికల్లో హింస..

### 85 మంది నిందితులపై హిస్టరీ షీట్: డీజీపీ

అమరావతి: ఆంధ్రప్రగతి ఎన్నికల ముందు, తర్వాత జరిగిన అల్లర్లలో 85 మంది నిందితులపై హిస్టరీ షీట్ తెరిచినట్టు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఓ ప్రకటనలో తెలిపారు.ముగ్గురు నిందితులపై పీడీ యాక్ట్, మారో ఇద్దరని బహిష్కరణ చేసేందుకు సిఫార్సు చేశామన్నారు.

ఎన్నికల ముందు రోజు నమోదైన కేసుల్లో 1,522 మంది నిందితులను గుర్తించినట్టు తెలిపారు. ఎన్నికల రోజు నమోదైన కేసుల్లో 2,790 మందిని గుర్తించారు. అనంతరం నమోదైన కేసుల్లో 356 మందిని గుర్తించారు. నిందితుల్లో కొందరిని అరెస్టు చేశామని, మరి కొందరికి 41ఏ నోటీసులిచ్చామని డీజీపీ తెలిపారు.



# ప్రశాంత కిశోర్ ఏమైనా బ్రహ్మనా

- ప్రశాంత్ కిషోర్..ఐప్యాక్ అశాశ్వతం
-వైకాపా మాత్రమే శాశ్వతం అని వెల్లడి
-మేలు చేస్తేనే ఓటేయమని అడిగిన జగన్
-మోడీ కూడా ఇలా నేరుగా ఓటు అడగలేదు
-మంత్రి బొత్స సత్యనారాయణ హాట్ కామెంట్స్

మిగతా 2లో

విశాఖపట్టణం,మే21 **ఆంధ్రప్రగతి** :ప్రశాంత్ కిషోర్, ఎన్నికల కన్‌స్టలెన్సీలపై మంత్రి బొత్స సత్యనారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిషోర్ ఏమైనా బ్రహ్మా.. ప్రశాంత్ కిషోర్ ఓ క్యాష్ పార్టీ అంటూ ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. ప్రశాంత్ కిషోర్ గిమ్మిక్కులు చేస్తారు.. ఒన్ టైం వ్యవహారం అనుకున్నాం.. తర్వాత వదిలేశామని మంత్రి అన్నారు. ప్రస్తుతానికి ఐ-ప్యాక్ నిర్మాణాత్మకంగానే ఉందని అనుకుంటు న్నామన్నారు. ప్రశాంత్ కిషోరైనా, ఐ-ప్యాక్ అయినా తాత్కాలికం.. వైసీపీ శాశ్వతమన్నారు. కో-ఆర్డినేషన్ కోసం ఐ-ప్యాక్ సంస్థ సేవలు



## టాలీవుడ్‌లో రేవ్‌పార్టీ కలకలం

- తెలుగు నటి హేమ పాల్గొన్నట్లు ఆధారాలు
- బెంగళూరు సిటీ కమిషనర్ దయానంద్ వెల్లడి
- డ్రగ్స్ నిర్మూలనలో కఠినంగా వ్యవహరిస్తామన్న మంత్రి
- బెంగళూరు రేవ్ పార్టీతో హైదరాబాద్ పోలీసుల అప్రమత్తం
- ఫామ్‌హౌజ్ ఓనర్లకుహెచ్చరికలు జారీచేసిన పోలీసులు



బెంగళూరు/హైదరాబాద్,మే21**ఆంధ్రప్రగతి**
రేవ్ పార్టీ టాలీవుడ్‌లో కలకలం సృష్టిస్తోంది. నగర శివారులో నిర్వహించిన రేవ్ పార్టీలో తెలుగు నటి హేమ పాల్గొన్నట్లు బెంగళూరు సిటీ కమిషనర్ దయానంద్ స్పష్టం చేశారు. ఆమె సోమవారం విడుదల చేసిన వీడియో ఎక్కడి నుంచి తీశారో విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనడానికి పెద్ద మొత్తంలో ఫీజు వసూలు చేశారని.. దాదాపు వంద మంది పాల్గొన్నట్లు ఆయన చెప్పారు. ప్రజా ప్రతినిధులెవరూ పాల్గొనలేదని కమిషనర్ వెల్లడించారు. 'సన్ సెట్ టు సన్ రైస్ విక్టరీ' పేరుతో నిర్వహించిన ఈ పార్టీలో పాల్గొన్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై కర్ణాటక హోంమంత్రి జి.పరమేశ్వర స్పందించారు. 'రేవ్‌పార్టీలో కోట్ల రూపాయల విలువైన కొకైన్, గంజాయి స్వాధీనం చేసుకున్నాం. రాష్ట్రాన్ని డ్రగ్స్‌ఫ్రీగా మార్చాలని

- మిగతా 2లో పేజీలో



2లో

## ఇండియా కూటమికి బుద్ధి చెప్పిన ప్రజలు

ఐదు దశల్లోనే వారి ఓటమి ఖాయం అయ్యింది
జూన్ 4న ఫలితాలతో మరింత స్పష్టం
బీహార్ ప్రచారంలో ప్రధాని మోడీ



2లో

## ఆరోగ్యశ్రీలోనూ జగన్ నాటకాలు

- డబ్బులు చెల్లించకుండా మోసం
-మాజీమంత్రి దేవినేని ఉమ ఆరోపణలు

## సోమిరెడ్డివి నీతిమాలిన రాజకీయాలు

- రేవ్ పార్టీలో తమవారెవరూ లేరు - సిబిఐ విచారణకు సైతం సిద్ధమే
- మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టీకరణ



అమరావతి,మే21**ఆంధ్రప్రగతి**
బెంగుళూరు రేవ్ పార్టీలో తనకు సంబంధించిన వాళ్ళెవరూ లేరని.. ఈ విషయంపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సోమిరెడ్డి చంద్రమోహన్ బతుకు ఏంటో నెల్లూరు ప్రజలకు తెలుసన్నారు. ఇద్దరం బ్లడ్ శాంపిల్స్ ఇద్దాం.. ఎవరు రేవ్ పార్టీకి వెళ్లే అలవాటు ఉందో తెలుస్తుందంటూ సోమిరెడ్డికి సవాల్ విసిరారు. బెంగుళూరులో రేవ్ పార్టీ వ్యవహారంపై తాను సీబీఐ విచారణకు కూడా సిద్ధమన్నారు. బెంగుళూరు రేవ్ పార్టీ విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. సోమిరెడ్డి చంద్రమోహన్ ఏదేదో మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఎవడో అనామకుడు తన పేరుతో ఉన్న ఎమ్మెల్యే జిరాక్స్ కాపీ స్టిక్కర్‌ను వాడారని.. ఇప్పటికే దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. ఏమి ఆధారం లేకుండా గోవర్ధన్ రెడ్డి

- మిగతా 2లో పేజీలో

## అధికారులూ.. తస్మాత్ జాగ్రత్త

### అతిగా చేస్తే అడ్డంగా బుక్ అవుతారు: బోండా



2లో

# వరి ధాన్యానికి 500 బోనస్ అన్నారు

## ఇప్పుడేమో సన్నవడ్లకే అంటున్నారు - ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,మే21
:తెలంగాణ రాష్ట్రంలో వరికి చెల్లించే బోనస్ అంశం తీవ్ర దుమారం రేపుతోంది. సన్నం వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేయడంతో విపక్షాలు దీనిపై విమర్శలకు పదను పెట్టాయి. ఇదే అంశంపై విపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. మేనిఫెస్టోలో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్యే హరీశ్ రావు గుర్తుచేశారు. ఇప్పుడు మాట మార్చి సన్న వడ్లకు మాత్రమే ఇస్తాననడం సరికాదని గుర్తుచేశారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండుతుంది. అన్నింటికి బోనస్ ఇవ్వాలంటే రూ.6 వేల కోట్ల భారం పడుతుంది. అందుకోసం సన్నం వడ్ల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని హరీశ్ రావు విమర్శించారు. ఇలా చేస్తే రూ.400 కోట్ల మాత్రమే ఖర్చవుతుందని వివరించారు. యాసంగిలో రైతులు సన్నం వడ్లు పండించరని హరీశ్ రావు గుర్తుచేశారు. పండించని వడ్లకు బోనస్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బోనస్ ఇవ్వకుండా ఉండేందుకు ప్రభుత్వం కొత్త కుట్రకు తెరతీసిందని విమర్శింంచారు. రైతు భరోసా కింద ఎకరాకు ప్రభుత్వం రూ.2500



ఇవ్వాల్సి ఉందన్నారు. వానాకాలానికి సంబంధించి ఎకరానికి 15 వేల రైతు భరోసాతోపాటు యాసంగి బకాయిలు కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని హరీశ్ రావు డిమాండ్ చేశారు. దొడ్డు వడ్లు కొంటారా? కొనరా? కొంటె ఎప్పటి నుంచి కొంటారో చెప్పాలని సూటిగా అడిగారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టమని తేల్చి చెప్పారు. ఇతర పంటల కొనుగోలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వం వడ్లు కొనకపోవడం వల్ల రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రశాంత కిశోర్ ఏమైనా బ్రహ్మానా

(మొదటి పేజి (తరువాయి)

తీసుకున్నామనిమంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. కన్స్టలెన్సీ సంస్థలు ఎన్నైనా చెబుతా యి.. నిర్ణయం తీసుకోవాల్సింది మేమేనన్నారు. ఐ-ప్యాక్ చెప్పిన వారికే టిక్కెట్లు ఇచ్చారనేది అవాస్తవమని.. ఐ-ప్యాక్ ఓ జాబితా ఇస్తుంది.. అందులో నుంచి అభ్యర్థులను పార్టీ సెలెక్ట్ చేసుకుందన్నారు. ఏపీ ఎన్నికల ఫలితాలపై ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

రాబోయే ఫలితాల్లో వైసీపీ ఓటమి తప్పదని పీకే పేర్కొన గా.. ఆ వ్యాఖ్యలపై తాజాగా మంత్రి బొత్స సత్యనా రాయణ ఘాటుగా స్పందిం చారు. ఈ క్రమంలో ఏపీలో ఎన్నికల ఫలి తాలపై మంత్రి బొత్స సత్యనా రాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. వెరీ క్లారిటీగా ఉన్నామని.. 175 సీట్లు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మేం మేలు చేస్తేనే ఓటే యండని అడిగిన జగన్.. దేశ రాజ కీయాల్లో చరిత్ర సృష్టిం చారన్నారు. జగన్ అడిగిన విధంగా మోడీ కూడా ధైర్యంగా ఓట్లడ గలేకపోతున్నా రన్నారు. పరిపాలన చూసి ఓటేయం డని ప్రధాని కూడా అడగలేక పోయారన్నారు.

దేశానికి మేలు చేశానని.. ఓటేయ్యండి అని మోడీ కూడా అడగడం లేదన్నారు. రామాలయ నిర్మాణం, సీతమ్మ భూమి, ముస్లిం రిజర్వేషన్లు వంటి వాటిని ప్రస్తావిస్తూ ప్రధాని ఓట్లు అడుగు తున్నారన్నారు. ఎన్నికలయ్యాయి.. ఫలితాలు రావాల్సి ఉందన్నారు. ఎవరి ధీమా వారికుం దన్నారు. మేం ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్దంగా ఉన్నా మని చెప్పామన్నారు. ప్రతిపక్షం లో కూడా వారు చెప్పాల్సింది చెబుతు న్నారని.. ఎన్నో ఎన్నికలు చూశాను కానీ.. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని మంత్రి చెప్పారు. ఇప్పుడు ప్రధాన రాజకీయ నేతలంతా విదేశాల్లో ఉన్నారన్నారు. జగన్ విదేశీ పర్యటన మీద రకరకాల విమర్శలు చేస్తున్నాం ని మంత్రి మండిపడ్డారు. చంద్ర బా బు.. లోకేష్ కూడా విదేశాలకు వెళ్లి పోయారని.. ముఖ్య నేతలు విదేశాల్లో ఉన్నారు..

ఇంకొందరు నేతలు ప్రయాణాల్లో ఉన్నారని.. ఇక్కడున్న వారు ఇప్పుడు ఎందు కు గొడవ చేస్తున్నారని ప్రశ్నిం చారు. కొంత గ్యాప్ ఇవ్వాలని ఆయన సూచించారు. చంద్రబాబు ఎక్కడికెళ్లారో ఎందుకు చెప్పడం లేదని ఆయన ప్రశ్నించారు. చెప్పాల్సిన అవసరం లేదంటే సరే కానీ.. అటువంటప్పుడు జగన్ పర్యటనల మీద ఎందుకింత చర్చ అంటూ ఆయన పేర్కొన్నారు.విద్యా వైద్యంలో తమపై ఇంకా ఆరోపణలు చేస్తున్నా రని.. కూటమి మేనిఫెస్టోలో విద్యా రంగంపై హామీలు ఎందుకివ్వలేదని మంత్రి ప్రశ్నించారు.

# ఆప్ నేతలతో తన కుటుంబానికి ముప్పు

న్యూఢిల్లీ,మే21ఆప్ నేతలు తన వ్యక్తిగత వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఆప్ ఎంపీ స్వాతి మాలీవాల్ ఆరోపించారు. దీని వల్ల తన కుటుంబానికి ప్రమాదముందన్నారు. తనపై జరిగిన దాడి విషయంలో విచారణ జరుగుతున్న సమయంలో ఆప్ నేతలు తన వ్యక్తిగత వివరాలైన వాహన నెంబర్లు మొదలైన వాటిని లీక్ చేయడాన్ని ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా మాట్లాడుతూ తాను అవినీతికి పాల్పడినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని దిల్లీ మంత్రులు అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. భాజపా సూచనల మేరకే చేశానని పుకార్లు సృష్టిస్తున్నారు. 2016లో నామీద నమోదైన కేసుకు వ్యతిరేకంగా న్యాయబద్ధంగా పోరాటం చేశాను. కోర్టు అది తప్పుడు కేసును కొట్టేసింది. ఆ సమయంలో ఆప్ నేతలు నన్ను లేడీ సింగం అని పొగిడారు. వారికి నేనిప్పుడు భాజపా ఏజెంట్‌గా కనిపిస్తున్నానా? అని ఆప్ వర్గాలను నిలదీశారు. దిల్లీ మంత్రులు అధికార మత్తులో ఉన్నారని, నిజం ఎప్పటికైనా బయటపడు తుందన్నారు.

# టాలీవుడ్‌లో రేవ్ పార్టీ కలకలం

(మొదటి పేజి (తరువాయి)

చేసే ప్రయత్నాలు ఇతర రాష్ట్రాల డ్రగ్స్ పెడ్లర్ల వల్ల విఫలమవుతున్నాయి. ఈ కేసులో అరెస్ట్ చేసిన వారి నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తాం' అని తెలిపారు. బెంగుళూరు శివారులో ఓ వ్యాపారవేత్తకు చెందిన ఫామ్ హౌస్‌లో నిర్వహించిన రేవ్ పార్టీలో పలువురు తెలుగు టీవీ నటీనటులు, మోడళ్లు పట్టుబడిన విషయం తెలిసిందే. ఆ పార్టీలో తాను లేనని తెలుపుతూ హేమ ఓ వీడియో విడుదల చేశారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని.. తనపై వస్తోన్న వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. అయితే రేవ్ పార్టీలో పోలీసులు సంపాదించిన ఫోటోలోని డ్రెస్, వీడియోలని డ్రెస్ ఒకటే కావడంతో అనుమానాలు బలపడ్డాయి. ఇదిలావుంటే బెంగళూరు శివారులో రేవ్ పార్టీ ఉదంతం హైదరాబాద్‌లో ప్రకంపనలు రేపుతోంది.

నగర శివార్లలోని ఫాంహౌస్‌లలో తరచూ డ్రగ్స్ పట్టుబడడంతో పోలీసులు కఠిన చర్యలకు దిగారు. రేవ్ పార్టీలు, అసాంఘిక కార్యక్ర మాలకు అవకాశం లేకుండా నిఘా ఉంచారు. ఫాంహౌస్‌ల యజమానులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాల రవాణా, విక్రయాలపై కఠినంగా వ్యవహరి స్తున్నారు. ఇటీవల గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్‌లో డ్రగ్స్ పార్టీ కేసులో సినీ పరిశ్రమ సహా వివిధ రంగాల ప్రముఖుల పేర్లు బయటకు వచ్చాయి. ఈ పార్టీ వెనుక లింకుల్ని ఛేదించగా గోవా జైలులో ఉండే డ్రగ్స్ స్మగ్లర్ల పేర్లు బయటకొచ్చాయి. అంతకు ముందు టీఎస్ న్యాబ్ ఆధ్వర్యంలో రాజకీయ, సినీ ప్రముఖులపై కేసులు నమోదయ్యాయి.

వరుస పరిణామాల దృష్ట్యా రేవ్ పార్టీని హైదరాబాద్‌లో కాకుండా బెంగళూరులో నిర్వహించినట్లు నగర పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రూ.50 లక్షల వ్యయంతో ఈ పార్టీ నిర్వహించిన వాసు నేపథ్యం, అతడి సంబంధాలపై దృష్టి సారించారు.

# అధికారులూ..తస్మాత్ జాగ్రత్త

అమరావతి,మే21 సీఎం జగన్ కోసం చట్టాన్ని అతిక్రమిస్తే జైలు పాలయ్యేది అధికారులేనని తెదేపా నేత బొండా ఉమ హెచ్చరించారు. అధికారులు ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అతిగా చేస్తే తరవారి పరిణామాలకు బాధ్యులు కాగలరని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిట్ నివేదికను డీజీపీ వెంటనే బయటపెట్టాలి. తెదేపా నేతలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి. రాష్ట్రంలో రక్తపాతం సృష్టించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పిన్నెల్లి సోదరులు, భూమన కరుణాకర్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చెవిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి. సస్పెండ్ అయిన అధికారుల కాల్ డేటాను బయటకు తీయాలి.

అరాచకం సృష్టించిన నేతల కాల్ డేటాను బయటకు తీసి అరెస్టు చేయాలి. వైకాపా నేతల ఇళ్లలో బాంబులు, వేట కొడవళ్లు దొరికినా కేసులు నమోదు చేయకపోవడం దారుణం. ఆ పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బొండా ఉమ డిమాండ్ చేశారు.


# సోమిరెడ్డివి నీతిమాలిన రాజకీయాలు

(మొదటి పేజి (తరువాయి)

ఆర్గనైజ్ చేశాడు అని సోమిరెడ్డి అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పాస్ నెల్లూరులోని తన ఇంట్లోనే ఉందని.. ఎవరు అయినా వెళ్లి చూసుకోవచ్చన్నారు. చంద్ర మోహన్ రెడ్డి నోటికి, సెప్టిక్ ట్యాంక్‌కు తేడా లేదంటూ తీవ్రంగా మండిపడ్డారు. రేవ్ పార్టీపై ఎటువంటి విచారణకు అయిన తాను సిద్ధమన్నారు. రేవ్ పార్టీలో చంద్ర బాబు కుటుంబ సభ్యులు ఉన్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

బెంగుళూరు పోలీసుల నుంచి ఎటువంటి కాల్ రాలేదన్నారు. ఆ ఫార్మ్ హౌస్ ఓనర్ ఎవరో కూడా తనకు తెలియదని.. కుట్ర కోణం ఏమైనా ఉందా విచారణ చేయాలని ఏపీ డీజీపీని కోరామన్నారు.

# మళ్లీ మరచిపోయిన బైడెన్.. ఈసారి 'వైస్ ప్రెసిడెంట్'



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల మాటలపై నియంత్రణ కోల్పోయిన సందర్భాలు అనేకం కనిపిస్తున్నాయి. తాజాగా ఆయన మరోసారి గందరగోళానికి గురయ్యారు.విలేకరుల సమావేశంలో పాల్గొన్న బైడెన్.. కరోనా కష్టకాలం గురించి ప్రస్తావిస్తూ, ఆ సమయంలో తాను దేశ ఉపాధ్యక్షుడిగా పని చేసినట్లు భ్రమించారు. వాస్తవానికి ఆ సమయంలో రిపబ్లికన్ పార్టీ నేత మైక్ పెన్స్ అమెరికా ఉపాధ్యక్షుడిగా ఉన్నారు.''కరోనా సమయంలో ప్రపంచం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఆ పరిస్థితులు ఎంతో చెడ్డవి. నాడు నేను ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్నా. అధ్యక్షుడు బరాక్ ఒబామా.. డెట్రాయిట్ వెళ్లి అక్కడి సమస్యలను పరిష్కారించాలంటూ నన్ను ఆదేశించారు” అని బైడెన్ వ్యాఖ్యానించారు. అయితే, అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్.. మైక్ పెన్స్ ఉపాధ్యక్షుడిగా ఉండగా.. ఈ విషయాన్ని మరచిపోయిన బైడెన్ తానే ఆ పదవిలో ఉన్నట్లు చెప్పుకోవడం గమనార్హం. ఆయనకు సంబంధించిన ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీంతో ఆయన మరోసారి విమర్శల పాలయ్యారు.బైడెన్.. ఒక పేరుకు బదులు మరో పేరు ప్రస్తావించి గందరగోళం సృష్టించిన సందర్భాలు చాలా ఉన్నాయి. గతంలో ఉక్రెయిన్-రష్యా యుద్ధం గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ఇరాక్‌తో జరుగుతున్న యుద్ధంలో అతడు (పుతిన్) ఓడిపోతున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని మాట తుళ్లారు. అదే సమయంలో ఆయన భారత్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. ‘మీరు నా కొత్త స్నేహితుణ్ని చూసే ఉంటారు. ప్రపంచంలో చిన్న దేశం ప్రధాని ఆయన.. కానీ ఇప్పుడదే పెద్ద దేశమైన చైనా.. కాదు క్షమించండి.. అది భారత్’ అంటూ సరిదిద్దుకున్నారు.


# ఆరోగ్యశ్రీలోనూ జగన్ నాటకాలు

అమరావతి,మే21 కమిషన్లు దండుకుని ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన ఘనత సీఎం జగన్ రెడ్డిదేనని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. ఆస్పత్రుల కు డబ్బులు చెల్ల్లించకపోవడం దారుణమని అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఆరోగ్యశ్రీలో కూడా జగన్ నాటకాలు ఆడారని విమర్శిం చారు. ప్రభుత్వం బకాయిలు కట్టకపోవడంతోనే ఆరోగ్య శ్రీ సేవలను ప్రైవేట్ ఆస్పత్రులు నిలిపేశాయని చెప్పారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను జగన్ రెడ్డి దారి మళ్లించారని మండిపడ్డారు. ఈస్పత్రులకు బిల్లులు చెల్లించకుండా అస్మదీయులకు రూ.15వేల కోట్ల వరకు జగన్ రెడ్డి కట్టబెట్టారని దేవినేని ఉమా ఆరోపించారు. ఓట్ల కోసం డాక్టర్లను వాడుకుని గ్రామాల్లో ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఓటమి భయంతో వైసీపీ నేతలు రాష్ట్రంలో రక్తపాతం సృష్టించారన్ని ÷ర్ అయ్యారు.

అరాచకం సృష్టించి బుద్ధి లేకుండా బయటకు వచ్చి వైసీపీ నేతలు జోగి రమేష్, అంబటి రాంబాబు న మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమిని చూడబోతోందన్నారు. ఎన్డీఏ కూటమికి అత్యధిక స్థానాలు వస్తాయని దేవినేని ఉమా ధీమా వ్యక్తం చేశారు.

# సిట్ నివేదికపై ఈసీ ఆదేశాలు వస్తే ఏం చేద్దాం?.

## - సీఎస్‌తో డీజీపీ భేటీ





అమరావతి: రాష్ట్రంలో ఎన్నికల రోజు, అనంతరం జరిగిన హింసపై సిట్ నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపిన నేపథ్యంలో సీఎస్ జవహర్‌రెడ్డితో డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా భేటీ అయ్యారు.మంగళవారం సచివాలయంలో ఇద్దరు ఉన్నతాధికారులు చర్చలు జరిపారు. సిట్ ప్రాథమిక నివేదికపై ఈసీ నుంచి తదుపరి ఆదేశాలు వస్తే తీసుకోవాల్సి చర్యలపై ఇరువురు చర్చించినట్టు సమాచారం.ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఏర్పాటైన సిట్ దర్యాప్తులో పోలీసుల వైఫల్యాలు వెలుగుచూశాయి. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో రెండు రోజులుగా విస్తృతంగా పర్యటించిన సిట్ బృందాలు 6 నియోజకవర్గాల పరిధిలో తీవ్ర హింసాత్మక ఘటనలకు సంబంధించి నమోదైన 33 కేసులను పరిశీలించాయి. వీటికి సంబంధించిన 150 పేజీల సమగ్ర నివేదికను సిట్ అధిపతి వినీత్ బ్రిజ్‌లాల్, ఎస్పీ రమాదేవి సోమవారం సాయంత్రం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు అందజేశారు. ఆయన ఈ నివేదికను ఎన్నికల సంఘానికి పంపించిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలో సిట్ నివేదిక కలకలం రేపుతోంది. ఈసీ నుంచి ఎలాంటి ఆదేశాలు వస్తాయోనని పోలీసుశాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది.

# ఇండియా కూటమికి బుద్ధి చెప్పిన ప్రజలు

పాట్నా,మే21అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు, టుక్డే టుక్డే గ్యాంగ్‌పై జూన్ 4న కీలక నిర్ణయం రాబోతోందని ప్రధాని మోడీ అన్నారు. ఇంతవరకూ జరిగిన ఐదు విడతల పోలింగ్‌లో 'ఇండి' కూటమి పూర్తిగా ఓటమిపాలైందన్నారు. ఇండియా కూటమి పాపాలతో 21వ శతాబ్దపు భారతదేశం పురోగమించ లేదని, ఆ కారణంగానే ప్రతి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, ఆర్జేడీ వంటి పార్టీలకు గట్టి గుణపాఠం చెబుతున్నారని అన్నారు.విపక్ష పార్టీల సారథ్యంలోని 'ఇండియా' కూటమిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శల దాడి కొనసాగిస్తున్నారు. 21వ శతాబ్దపు భారతదేశాన్ని 'ఇండి' కూటమి పాపాలు ముందుకు తీసుకువెళ్లలేవని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఆరో విడత ప్రచారంలో భాగంగా బీహార్ లోని ఈస్ట్ చంపరాన్‌లో మంగళవారంనాడు జరిగిన ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తూ, కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీలు దేశాన్ని 60 ఏళ్ల పాటు ధ్వంసం చేశాయని, మూడు, నాలుగు తరాల జీవితాలను నాశనం చేశాయని మోదీ విమర్శించారు.

60 ఏళ్లలో ఈ వ్యక్తులు భారీ ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు. స్విస్ అకౌంట్లు తెరిచారు. మీ పిల్లలకు చదువుకునేందుకు స్కూళ్లులేవు. వారి పిల్లలు మాత్రం విదేశాల్లో చదువులు కొనసాగించారు. పేదల కష్టాల పాలయ్యారని అన్నారు.

# నంద్యాల పట్టణంలో వివిధ ప్రాంతాలలో కార్డన్ సర్చ్ నిర్వహణ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 21:నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్లు మరియు సమస్యాత్మక గ్రామాలలో గ్రామస్థాయిలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో జూన్ 4వ తేదీన జరుగునున్న కౌంటింగ్ దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటువంటి అల్లర్లు చెలరేగకుండా సంబంధిత పోలీసు అధికారులు వారి స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పెద్దలు, ప్రజలతో మమేకమై, గ్రామాల్లో అందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని, జిల్లా మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని అవగాహన కార్యాక్రమాలు నిర్వహించారు.

ఈ కార్డన్ సర్చ్ లో బాగంగా రౌడీ షీటర్ లు ,నేరచరిత్ర గలవారిని, అనుమానితులకు కౌన్సిలింగ్ ఇవ్వడం మరియు నంద్యాల సబ్ డివిజన్ లోని 2 టౌన్ పరిదిలో విశ్వనగర్ లో కార్డన్ సెర్చ్ నిర్వహించగా సరైన దృవపత్రాలు లేని 17 మోటార్ సైకల్ లను ,ఒక ఆటొ ,ఒక కారును మొత్తం 19 వాహనాలను స్వాదినం చేసుకోవడం జరిగింది.

3 టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని దేవనగర్,వీసీ కాలనీ లో కార్డన్ సెర్చ్ నిర్వహించగా సరైన దృవపత్రాలు లేని 15 మోటార్ సైకల్ లను ఒక ఆటొ ను మొత్తం 16 వాహనాలను స్వాదినం చేసుకోవడం జరిగింది.అనంతరం పేకాట, మట్కా మరియు మధ్యానికి దూరంగా ఉండాలని, మద్యం అమ్మేవారి సమాచారం ఇవ్వాలని, అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు.

## 26 వ సారి బ్లడ్ డొనేట్ చేసిన నవీన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 21:

నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో 13 రోజుల పాపకు అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం కావాలని సమాచారం తెలుసుకున్న స్టూడెంట్ లీడర్ ముద్ద%శీ% నాగ నవీన్ నంద్యాల విజయ బ్లడ్ సెంటర్ కు వచ్చి తన ఏ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి ఆ పాప ప్రాణాలు కాపాడటంలో సహాయపడ ్టం జరిగింది. సమయానికి స్పందించి రక్తదానం చేసిన రక్తదాత నవీన్ కి ప్రముఖు అభినందనలు తెలిపారు. అలాగే పేషెంట్ తరుపు బంధువులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది శిరీష , సద్దాం , ఎస్ఎండి ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



ఆంధ్రప్రదేశ్ వెలుగోడు మే 21:వెలుగోడు అయపురెడ్డి నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుండి మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, ప్రతి రోజు స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు, శనివారం సుదర్శన మహా మృత్యుంజయ హెూమం, మహాబలి పూర్ణాహుతి, 108 కేజీల పులిహోరతో స్వామి వారికి తిరుప్పావడ సేవ, సాయంత్రం 5గంటలకు శ్రీనివాస కళ్యాణం, తదనంతరం భక్తులందరికీ మహాప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు శ్రీలక్ష్మి ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు బల్లాని వేంకట సత్యనారాయణ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తెలిపారు. ఇందుకు సంబంధించి కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. మొదటి రోజు శ్రీమద్రామాయణంపై యం.మద్దయ్య స్వామి ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచార మండలి సభ్యులు ఉదారపు రామలింగేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు తెలుగు నాగలక్ష్మమ్మ, జ్యోత్స్న, సాలమ్మ, అంజనమ్మ, వెంకటేశ్వర్లు,రాజు, శివుడు, ఆంజనేయులు, భరత్ , బి.రాము, నాగేశ్వరరావు, లక్ష్మీ నారాయణ, రమణయ్య, మురళీ కృష్ణ, నాగార్జున, సంజీవరాయుడు, యం. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మిట్నాల లో రెండు రోజులు పూజలు.

## -శ్రీ పాద శ్రీ వల్లభ జాతక గురు బల సిద్ది వ్రతం.-శ్రీ దత్త హెూమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 21:

రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో పూజలు,వ్రతాలహెూమాలు చూశాము.నంద్యాల మండలం మిట్నాల గ్రామంలో వినూత్నంగా శ్రీ పాద శ్రీ వల్లభ జాతక గురుబల సిద్ది వ్రతంతో పాటు శ్రీ దత్త హెూమం నిర్వహించడం విశేషం.గ్రామంలో బుధవారం,గురువారం అవధూత శివరామ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. నరసరావు పేట కు చెందిన కట్టా పద్మజా ఫౌండేషన్,నంద్యాలకు చెందిన శ్రీ సమరసతా సేవా ఫౌండేషన్,నరసరావు పేట కు చెందిన ఎస్,ఎస్,ఎన్ కళాశాల అధ్యాపక సంఘం ఆద్వర్యంలో పూజలు,హెూమాలు నిర్వహిస్తు న్నారు. బుధవారం ఉదయం గోపూజతో ప్రారంభించి శ్రీ లక్ష్మీ గణపతి సహిత రుద్ర హెూమం,సాయంత్రం గ్రామ దేవతలు అందరికీ నూతన వస్త్రాలతో అలంకరణ,రాత్రి ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తున్నారు.వైశాఖ పౌర్ణమి గురువారం గోపూజతో ప్రారంభించి పూర్ణాహుతి తొశ్రీ పాద,శ్రీ వల్లభ జాతక గురుబాల సిద్ది వ్రతం,శ్రీ దత్త హెూమం నిర్వహిస్తారు.భక్తులకు అనంతరం అన్నప్రసాదం ఏర్పాటుచేశారు.




సాయంత్రంరాత్రి వివిధ ప్రాంతా లకు చెందిన కళాకారులతో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నేటి సమాజంలో భక్తులు అధికంగా శ్రీ షిర్డీ సాయిబాబాకు కొలిచిన తర్వాత శ్రీ దత్తాత్రేయ స్వామిని ముక్కుకోవడం తెలిసిందే అన్నారు.కొన్నేళ్లుగా దత్త సాయి హెూమం నిర్వహిస్తున్నామని ఈ ఏడాది ప్రజలందరికీ తెలియజేయాలని హెూమానికి అందరికీ ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొ న్నారు. గురువారం దాదాపు 150 జంటలు పూజలో పాల్గొంటారని అన్నారు. ప్రజలందరికీ దత్త సాయి హెూమం చూసినా,పూజలో పాల్గొన్నా సుఖశాంతులు కలుగుతాయని అన్నారు.రెండు రోజులు జరిగే కార్యక్రమాలు చూడటానికి తెలంగాణ,తిరుపతి తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని అన్నారు నంద్యాల, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# జిల్లా లో అన్ని స్టేషన్ పరిధిలో పోలీసు కవాతు, కార్డెన్ సెర్చ్ లు ,గ్రామసభలు అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

**-ఈ.వి.ఎం.ల స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రత.**

**-24%శ%7 గంటల నిరంతరంగా పోలీసులు,సాయుధ బలగాలతో బందోబస్తు విధులు మరియు నిఘా కెమెరాలతో పర్యవేక్షణ.**

**-స్ట్రాంగ్ రూమ్స్ పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలు.**

**-జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 21:పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆర్జీయం, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా చర్యలు అత్యంత పకడ్బందీగా ఏర్పాటు చేశామని,స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల కేంద్ర పోలీస్ బలగాల గార్డులు, జిల్లా ఆర్మ్డ్ పోలీస్ గార్డులు, సివిల్ పోలీస్ బందోబస్తు కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షించేలా పోలీసుల పహారా ఉందని డిఎస్పీ స్థాయి



అధికారి 24 గంటల పాటు భద్రతను పర్యవేక్షిస్తున్నారునంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్లు మరియు సమస్యాత్మక గ్రామాలలో గ్రామస్థాయిలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో జూన్ 4వ తేదీన జరుగునున్న కౌంటింగ్ దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటువంటి అల్లర్లు చెలరేగకుండా సంబంధిత పోలీసు అధికారులు వారి స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పెద్దలు, ప్రజలతో మమేకమై, గ్రామాల్లో అందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని, జిల్లా మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని మరియు ఈవీఎం లను ఉంచిన స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని, ఎన్నికల కౌంటింగ్ రోజున అనగా జూన్ 4వ తారీఖున కౌంటింగ్ కేంద్రాలకు ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లు మినహా ఎవ్వరు అనవసరంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలకు రావద్దని, ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులు మరియు వారి సంబంధించిన వ్యక్తులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు చేరాదని మరియు క్రాకర్స్ కాల్చుటకు ఎలాంటి అనుమతులు లేవని

,రౌడీ షీటర్లు నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని

,గ్రామాల్లో అందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియు తంగా మెల గాలని కోరారు. ఎవరైనా శాంతిభ ద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నం ద్యాల జిల్లా ఎస్పీకె.రఘువీర్ రెడ్డి హెచ్చరించారు

# విద్య హక్కుచట్టం,ఉన్నత అధికారులు అమలుపరిచే బాధ్యత చేపట్టాలి

## -కొమ్ము పాలెం శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ ,విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ నంద్యాల డివిజన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 21: రైట్ ఎడ్యుకేషన్ చెప్పినట్టుగా, అట్టడుగు వర్గాలు మరియు వెనుకబడిన నేపథ్యాల పిల్లలకు ఒకటవ తరగతి స్థాయిలో స్థానిక పాఠశాలలో చేర్చుకునే నిబంధనలు కలిగి ఉంది. ఈ విద్యార్థుల కోసం మొత్తం తరగతి సామర్థ్యంలో ప్రైవేటు స్కూళ్లలో కనీసం 25% కేటాయించాలని నిర్దేశించింది. జీవో ఎంఎస్ నెంబర్. 24 తెలియజేసిన ప్రకారం, ఏ స్థాయి విద్యార్థులకు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం ఎంత చెల్లించగలరు స్పష్టంగా తెలియజేసింది. ఆన్లైన్లో అప్లై చేసుకున్న విద్యార్థిని, విద్యార్థుల కొరకు స్కూల్ పేరుతో, స్కూల్ ఐడి ,అప్లికేషన్ ఐడి తో, అలాట్ అయిన వారికి స్కూల్ యజమాన్యం ఫోన్ చేసి పిలిపించుకొని వారికి అడ్మిషన్ ఇవ్వాలి, కొన్ని స్కూలు అలా చేయకుండా అడ్మిషన్లు చేసుకోకుండా జాప్యం చేస్తున్నారు. మరికొన్ని స్కూల్ ప్రభుత్వం ఇచ్చిన ఫీజు మాకు సరిపోదని, కొంత ఫీజు మీరు చెల్లించాలని అడుగుతున్నారని ఆరోపణలు ఉన్నాయి, కొన్ని స్కూల్లు విద్యార్థి తల్లిదండ్రులకు అడిగిన కూడా మాకు ఎలాంటి సమాచారం లేదని చెప్తున్నారని మరో ఆరోపణ కూడా ఉంది .ఇది జాప్యం జరిగితే లాస్ట్ డేట్ అయిపోయిందాని కూడా ప్రైవేటు స్కూల్ యాజమాన్యం చెబుతుందని ,అందుకే సంబంధించిన అధికారులు వెంటనే స్పందించాలని కొమ్ము పాలెం శ్రీనివాస్ అధికారులను కోరారు ,రైట్ టు ఎడ్యుకేషన్ 2009 చట్టం అధ్యాయం 4 సెక్షన్ 12 (1)( %జ%) చెప్పుతున్నట్లుగా, అనుబంధం1 ఎన్ టైటిల్మెంట్ విద్య హక్కు చట్టానికి అమలు చేసే అప్పిలేట్ అథారిటీ,

మండల ఎడ్యుకేషన్ అధికారి ,ఫిర్యాదుల పరిష్కారం అథారిటీ జిల్లా ఎడ్యుకేషన్ అధికారి ,మరియు అప్పిలేట్ అథారిటీ ఆర్ జె డి ఎస్ ఈ గారు ఉన్నారు. 2010 రూల్స్ 8 (1) (2) చట్టంలోని సెక్షన్ 12 లోని సబ్ సెక్షన్( 1) (సి )ప్రకారం పిల్లలను చేర్చుకున్న ప్రైవేట్ స్కూలు ఎటువంటి పరిస్థితుల్లోనూ చట్టంలోని సెక్షన్ 2 లోని ( %అ%) సబ్ క్లాస్( %ఱఱ%)అండ్ (%ఱజ%)లో పేర్కొన్న విధంగా వారిని పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలు గ్రంథాలయం, ఇన్ఫర్మేషన్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీ సౌకర్యాలు, కార్యకలాపాలలో క్రీడలు వంటి వాటి విషయాలలో ఏ విధంగానైనా ఇతర పిల్లలనుండి వేరుగా చూడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కొమ్ముపాలెం విజ్ఞప్తి చేశారు .2010 రూల్స్ 9 (4) (అ) అననుకూల వర్గాలు అనాధలు ,హెచ్ఐవి ,సోకిన పిల్లలు కలిగి ఉన్న పిల్లలు 5 పర్సెంట్ .షెడ్యూల్ కులాల 10 పర్సెంట్ .షెడ్యూల్ తెగల 4 పర్సెంట్ .ఇతరులను కలుపుకొని బలహీనవర్గాలు బిసి,



మైనార్టీ, ఇతర కులాలు వార్షిక ఆదాయాన్ని బట్టి 6% కలిపి .25% . కచ్చితంగా అమలయ్యే విధంగా, ఆన్లైన్ లో అప్లై చేసుకున్న వారికి ప్రభుత్వం కేటాయించిన ప్రైవేటు స్కూల్లో కచ్చితంగా అమలు కొరకు సంబంధిత అధికారు చర్యలు చేపట్టాలని తెలియజేశారు. 2010 రూల్స్ సవరణ జీవో నెంబర్ 130 సవరణలో చెప్పిన నిబంధనాలలో 19 లోని ఉపనిబంధన (2)లో బదులు (%ఱ%)

సాధారణ వర్గాల నుండి ఇద్దరు ( %ఱఱ%) ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాలనుండి ఒకరు చొప్పున పాఠశాల యజమాని కమిటీ ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు చేపట్టి, విద్య హక్కు చట్టాన్ని అమలుపరిచే బాధ్యత జిల్లాల ఉన్నత రెవెన్యూ మరియు విద్యాధికారులు చేపట్టాలని , కొమ్ము పాలెం శ్రీనివాస్ ఉన్నతాధికారులకు, ప్రియంబు చేశారు.

# నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు కవాతు నిర్వహణ

## -త్రి టౌన్ ఇన్స్పెక్టర్ నరసింహులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 21:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల డిఎస్పి ఎన్.రవీంద్రనాథ్ రెడ్డి సూచనలమేరకు నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవనగర్, వి సి కాలనీ ,రాయల్ కాంపౌండ్ ,కరుణామయ స్కూల్ ,దేవనగర్ పార్క్ రోడ్ ,టీచర్స్ కాలనీ మొదలగు ప్రాంతాలలో 3 టౌన్ ఇన్స్పెక్టర్ నరసింహులు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ అధికారులు వారి సిబ్బందితో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా త్రి టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నంద్యాల త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో ఎటువంటి అల్లర్లు జరుగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని జిల్లా మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని,రౌడీ షీటర్లు నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని, నేడు వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని, అకస్మాత్తుగా రౌడీ షీటర్ల ఎల్లను కూడా తనిఖీ చేయడం జరిగిందని,ఎన్నికలలో గెలిచినవారు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు ,క్రాకర్స్ కాల్చడానికి అనుమతి లేదని, ప్రజలకు భరోసా కల్పించేందుకు ఈ పోలీసు కవాతు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని త్రీటౌన్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ తో పాటు ఎస్సై లు నవీన్ కుమార్ నాగరాజు ,ధనమ్మ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం పి ఎస్ ఎఫ్ ఐ సిద్ధం.

## -భారత ప్రగతిశీల విద్యార్థి సమైక్యఉమ్మడి కర్నూలు జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక.





ఆంధ్ర ప్రగతి కర్నూలు మే 21:
కర్నూలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కార్యాలయంలో భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆర్ సి పి ఐ అనుబంద విద్యార్థి సంఘం ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పి ఎస్ ఎఫ్ ఐ జిల్లా నూతన కమిటీని ఈ సమావేశం లో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట కార్యదర్శి సిపి నాగేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎస్.అబ్దుల్ ఆలం ఆద్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా కమిటీ జిల్లా కార్యదర్శిగా దక్క కుమార్ , అధ్యక్షుడిగా కనక రాజు , జిల్లా ఉపాధ్యక్షుడు గా శ్యామ్, దేవరాజ్, సహయ కార్యదర్శిగా సునీల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యల కోసం రాజీలేని పోరాటం చేస్తూ ముందుకు సాగుతామని అని కేంద్ర ప్రభుత్వం ఎన్ ఈ పి నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా చేసినటువంటి కేంద్ర ప్రభుత్వం అని విమర్శించారు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పైన రాజులేని పోరాటాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎఫ్ఐ నాయకులు రాజు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# బాలాజీ కాంప్లెక్స్ ప్రధాన రహదారి లో చోరీ


## -లావణ్య ఏజెన్సీస్ దుకాణం తాళాలు పగలగొట్టి చోరీ.

## -సి.సి.కెమెరాలు పక్కకు తిప్పి తాళాలు పగలగొట్టి న అగంతకులు.

## -రాత్రివేళ పోలీసుల గస్తీ లేదా..?





ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 21: నంద్యాల జిల్లా అయినప్పటి నుంచి దొంగతనాలు, దోపిడీలు, మర్డర్లు,భూ కబ్జాలు అధికం అవుతు న్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. నంద్యాల లో బాలాజీ కాంప్లెక్స్ లోనీ ప్రధాన రహదారిలో దొంగతం జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.లావణ్య ఏజెన్సీస్ దుకాణంలో గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి,లోన వున్న సి.సి.కెమెరాలు పక్కకు తిప్పి నగదు,కొన్ని తినుబండారాలు,వస్తువులు తీసుకొని పోయినట్లు తెలుస్తోంది.పట్టణంలో దుకాణాలు అన్ని దాదాపు 10 గంటలకే ఆంద్రూ మూసివేస్తారు.
రాత్రి సెకండ్ షో వరకు ప్రజలు తిరుగుతారు కాబట్టి ఇబ్బంది వుండదు.రాత్రి ఒంటి గంట నుంచి నాలుగు గంటల మద్యే దొంగతనాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.కేవలం నాలుగు గంటలు పోలీస్ గస్తీ సరిగా లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.గతంలో డిఎస్పీ గా,నేడు ఎస్పీ గా పనిచేసిన రాజశేఖర్ బాబు దొంగతనాలు నివారించడానికి" వేగం" అనే కాన్సెప్ట్ పెట్టడంతో పోలీసులు,ప్రజల సమన్వయంతో నేరాలు అరికట్టేవారు.ఇటీవల బాలాజీ కాంప్లెక్స్ లో తరుచూ దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయి.పోలీస్ శాఖ రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నంద్యాల మున్సిపాలిటీలో చిరుద్యోగి చేతివాటం.

## -ఆలస్యంగా గుర్తించిన అధికారులు...చిరుద్యోగి సస్పెండ్.
## -ప్రభుత్వ ఖాతాకు జమచేయని 64.712 రూపాయలు.
## -నంద్యాల మున్సిపాలిటీలో రోజుకో సంచలనం.
## -మున్సిపాలిటీలో అంతా మాయ...వివరాలు గోప్యం,గోప్యం.







ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 21: రాష్ట్రవ్యాప్తంగా నంద్యాల మున్సిపాలిటీ సంచలనాలకు వేదికగా మారిపోయింది.మున్సిపాలిటీలో అవినీతి అంతా మాయగా కనిపిస్తుంది.మున్సిపాలిటీలో జరుగు తున్న తతంగం అంతా గోప్యం, గోప్యం.తాజాగా డంపింగ్ యార్డు లో ఒక కాంట్రాక్టర్ నిర్వాహం వల్ల ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు పగలగొడితే బయట ప్రపంచానికి తెలియకుండా గోప్యంగా ఉంచారు.చివరికి స్మశానం గోడను పగలగొట్టడంతో చడి చప్పుడు కాకుండా ఒక కాంట్రాక్టర్ తో గోడను నిర్మిస్తున్న విషయాన్ని కె.ఎస్.కె.న్యూస్ బట్టబయలు చేసింది .మున్సిపాలిటీలో ఇలా చెప్పుకుంటూ పోతే చాట భారతాన్ని తలపిస్తుంది.అధికారుల పరంగా, రాజకీయ పరంగా ఎన్నో సంఘటనలు జరుగుతున్న చర్యలు లేకపోవడంతో మున్సిపాలిటీ కి ఏ అధికారివచ్చినా షరా మామూలే అన్న విధంగా మారిపో యింది.ప్రజలు పన్నులు ఎంత పెంచినా వడ్డీ పడకుండా ప్రభుత్వం నిర్ణయించిన సమయానికే పన్నులు కాడుతున్నా వసూళ్లు చేసే సిబ్బంది చేతి వాటం ప్రదర్శిస్తున్న అధికారులు ఆలస్యంగా గుర్తించడం,వారి పదవులకు ఎంత న్యాయం చేస్తున్నారో అర్థం అవుతుంది.చిరుద్యోగి చేసిన తప్పుకు సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు.వారిపై అజమాయిషీ చేసే అధికారులపై చర్యలు తీసుకోక పోవడం విశేషం. యదా రాజా,తథా ప్రజా అన్న చందంగా అధికారుల తీరును బట్టి సిబ్బంది ప్రవర్తిస్తున్నారు.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణం రోజాకుంట 39 వార్డు సచివాలయంలో వార్డ్ ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీగా అబ్దుల్ రహిమాన్ పనిచేస్తున్నారు.ఈ ఏడాది జనవరి 1 నుంచి మే 16 వరకు వివిధ పన్నులకు సంబంధించి 2 లక్షల 21 వేల 363 రూపాయలు ప్రజలకు రసీదులు ఇచ్చి సేకరించారు.ఈ మొత్తంలో ఒక లక్షా,56 వేల 651 ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు. ప్రభుత్వానికి 64 వేల 712 రూపాయలు జమ చేయనట్లు అధికారులు గుర్తించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు వసూళ్లు చేసిన డబ్బు ఏ రోజుకు ఆ రోజు ప్రభుత్వానికి జమ చేయాల్సివుంది. వీరిపై ఉన్న అధికారులు రోజువారీ సిబ్బంది జమ చేస్తున్నారో లేదో తెలుసుకోవాల్సిన అవసరం వారికి వుంది.
అధికారులు పట్టించుకోకపోవడం లో విఫలం అయ్యారు.ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం కల్గించారని ఎం అబ్దుల్ రహిమాన్ ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్స్,1991 లోని రూల్ 8 లోని సబ్ రూల్ 1 ,ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 2019 యొక్క రూల్ 20(2) ద్వారా అందించ బడిన అధికారాల ను అమలుచేస్తు సస్పెండ్ చేసినట్లు మున్సిపల్ అధికారులు ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ కోవలోకే నంద్యాల పట్టణంలోని 42 వార్డుల్లో ఈ అయిదు నెలల్లో వసూళ్లు చేసిన రశీదు పుస్తకాలను విజిలెన్స్ అధికారులు తనిఖీలు చెపడితే మరిన్ని విషయాలు బయటపడే అవకాశాలు కనిపించనున్నాయి.ప్రతి ఏడాది మార్చి నెలలో వడ్డీ మాఫీ అని చెప్పడంతో ప్రజలు ఇంటి పన్ను,కుళాయి పన్ను,ట్రేడ్ లైసెన్స్ తదితర పన్నులు కట్టారు.అసలు మున్సిపాలిటీలో ఏ విభాగంలో ఎవరెవరు ఎంత కట్టాలో,ఎంత కట్టడం లేదో,ఎంత వసూళ్లు చేస్తున్నారో అంతా గోప్యం,గోప్యం.నంద్యాల మున్సిపాలిటీ లోని ఏ శాఖలో పనిచేస్తున్న ఒక్క అధికారి వద్ద పూర్తి సమాచారం వుండదనే విషయం అక్షర సత్యం. డీజల్ ఏ వాహనాలకు పోస్తున్నారో వివరాలు వుండవు,ఇంటి పన్నులు వసూళ్ల వివరాలు వుండవు,కుళాయి పన్నులు,కమర్షియల్ పన్నుల వివరాలు గోప్యం.మరో విడ్డూరం ఏమంటే మున్సిపాలిటీలో కాంట్రాక్టు సిబ్బంది ఎంత మంది వున్నారు,వారిని ఒకసారి చూడాలని సాక్షాత్తు కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్స్ అడిగినా ఏళ్లు తరబడి అడుగుతున్న వివరాలు ఇవ్వరు అంతా గోప్యం.గోప్యం ఎందుకంటే దాదాపు 50 నుంచి 60 మంది సిబ్బంది కొందరు అధికారులు,రాజకీయ నాయకులు, కౌన్సిలర్స్ ఇళ్లలో పని చేస్తూ మున్సిపాలిటీ లో జీతాలు తీసుకుంటున్న విషయం బయట పడుతుందని గోప్యంగా పెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోపవరం గోకుల కృష్ణారెడ్డి రెడ్డి నాయకులు,అధికారుల ఇళ్లలో పనిచేస్తున్నవారి వివరాలు సాక్ష్యాధారాలతో మీడియా ముందు బహిర్గతం చేసినా నేటి వరకు వారి పై చర్యలు తీసుకోకుండా పూలల్లో పెట్టీ జీతాలు ఇస్తున్న అధికారులను ఏమి అనాలో అర్థం కాని పరిస్థితి.నంద్యాల మున్సిపాలిటీలో ఏ అధికారి వచ్చినా అంతా నా ఇష్టం ,మేము ఏమి చేసినా చర్యలు వుండవని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నంద్యాల మున్సిపాలిటీ నీ రక్షించే నాదుడు కోసం ఎదురుచూడాలి.

# బడి ఈడు పిల్లలతో బండ చాకిరి..!

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 21: నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం సోమవారం ఉద యం సప్లమెంటరీ బాక్సులు రావడంతో అక్క డ ఉన్న ఉపాధ్యాయులు ఉపాధ్యక్షురాలు హెడ్మాస్టర్ అక్కడ ఉన్న విద్యార్థులను పిలిచి వారు సప్లమెంటరీ బాక్సులను అనగా ట్రంకు పెట్టను బడి పిల్లలతో మోపిస్తూ ఈ ఉపాధ్యాయులు కూలి పని వారి లెక్క భావించి పనులు చేపిస్తున్నారు. ఈ విషయము మేము హెడ్మాస్టర్ రాజయ్య ని అడిగితే మేము ఈ పని చేయాలా మీరు గాక ఎవరో చేస్తారు. అని హేళన చేశారు. ఈ విషయమై హెచ్ఎం రాజయ్య ని రేవనూరు హెడ్మాస్టర్ ని అడిగితే మేము మర్డర్లు చేసినావా ఈ పిల్లలతో పని కదా చేయించింది సమర్థించి మరల ఈ విషయాన్ని మీరు పెద్దగా చేయవద్దు మీ విలేకరులు ఏం చేసుకుంటారో చేసుకోరి అని వెళ్ళిపోయినారు. మేము ఈ విషయమై మన జిల్లా డీఈవో సుధాకర్ రెడ్డి ని ప్రశ్నించగా ఆయన కూడా ఇదేం పెద్ద విషయం కాదని బాల కార్మిక వ్యవస్థను సమర్థించుకున్నారు బడి పిల్లలు వాళ్ల పని వాళ్లు చేసుకున్నారు. తప్పేముందని అడిగినాడు బయట ఈ పిల్లలను ఒక కూలీల మాద్రి ఆటో



ఎక్కించుకొని ట్రంకు పెట్టలను మోయించారు డిఇఓ సుధాకర్ రెడ్డి ఈ విషయం చూసి చూడనట్టుగా వదిలే అన్నారు. ఈ విషయమై ప్రభుత్వం అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.